# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.06.08.2018.**

## సెల్‌ఫోన్ మరియు వెండి వస్తువులు దొంగిలించిన పాత నేరస్థుడు అరెస్ట్

***అతని వద్దనుండి దొంగతనానికి పాల్పడిన రూ.30వేలు విలువ చేసే చోరీ సొత్తు వెండి మరియు 3-సెల్‌ఫోన్‌లు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాలు నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తులు, పాత నేరస్థుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.06.08.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, వన్‌టౌన్, శివాలయం వీధి, రామచంద్రా కాప్లెక్స్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న పాత నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో రాత్రి సమయంలో ఒక ఇంటిలో ప్రవేసించి వెండి పట్టీలు మరియు 3-సెల్‌ఫోన్‌లు దొంగిలించినట్లు వెల్లడి కావడంతో నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి దొంగిలించిన చోరీ సొత్తు రూ.30 వేలు విలువ చేసే వెండి మరియు 3-సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో...విజయవాడ, పెనమలూరు, జండాచెట్టుకు చెందిన 20 సంవత్సరాల పాత నేరస్థుడు చిన్న తనం నుండి చెడు వ్యసనాలకు అలవాటు పడి వాటిని తీర్చుకొనుటకు గతంలో విజయవాడ నగరంలో కృష్ణలంక, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్ళి బెయిల్‌పై బయటకు వచ్చి ఆటోనగర్‌లో కూలిపనులు చేస్తు తను కూలిపని చేసి వచ్చిన సంపాదన తన వ్యసనాలకు చాలక మరలా దొంగతనాలు చేయాలనే క్రమంలో తన పాత నేర ప్రవృత్తిని మానక మరలా కృష్ణలంక పోలీస్‌స్టేషలో పరిధిలో అర్ధరాత్రి సమయంలో తిరుగుతూ తలుపులు తెరచి ఉన్న ఒక ఇంటిని నిసితంగా పరిశీలించి ఆ ఇంటిలోకి ప్రవేశించి ఇంటిలో టేబుల్‌పైన ఉన్నటువంటి 3-సెల్‌ఫోన్‌లు మరియు వెండి కాళ్ళ పట్టీలు దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.06.08.2018న విజయవాడ, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ శివాలయం వీధి, రామచంద్రా కాప్లెక్స్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పాత నేరస్థుడిన అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి దొంగిలించిన చోరీ సొత్తు రూ.30 వేలు విలువ చేసే వెండి మరియు 3-సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--